ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
సోమవారం, 13 జనవరి 2025



## జిట్టా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



భువనగిరి,జనవరి 12(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లో ని ప్రిన్స్ చౌరస్తా,వద్ద తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు జిట్టా బాల కృష్ణ రెడ్డి కాంస్య విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం

మిగతా 2లో..

# రణరంగంగా మారిన భువనగిరి



### భువనగిరిని అష్టదిగ్బంధనం చేయించిన కాంగ్రెస్



భువనగిరి,జనవరి 12(ప్రజాజ్యోతి):

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అరెస్ట్

## ఎక్కడికక్కడ బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

## ఖండించిన మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,జగదీశ్ రెడ్డి

## దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు

## అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యేలు

యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి పోలీసుల సమక్షంలో నే ఫర్నిచర్ ధ్వంసం చేయగా నిరసనగా,ఆదివారం భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో,పట్టణం లో ఆదివారం తన పార్టీ కి చెందిన నాయకులతో కార్యకర్తలతో కలిసి నిరసన తెలుపు తుండగా భారీ గా మొహరిం చిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే ను అతడి అనుచరులను,కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

3 లో

# భోగ భాగ్యాల భోగి

## భోగి పండగకు ఆ పేరు ఎలా వచ్చింది?



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

- చలి మంటలు ఎందుకు వేస్తారు?
- సైన్స్ తో సాంప్రదాయం ముడిపడి ఉందా.!
- ప్రజల ఐక్యమత్యానికి బోగి శ్రీకారమేనా ?

ఎంతో మహిమాన్వితమైన మూడు రోజుల సంక్రాంతిపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడే వేరుగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఈ పండుగ లో హడవిడి మాములుగా ఉండదు. వీధులన్నీ రంగవల్లులతో కొత్త కోడళ్లు, అల్లుళ్లతో సందడిగా ఉంటుంది. ఓ పక్కన కోడి పందేల జోరు, మరోవైపు నోరూరించే రకరకాల పిండి వంటలు రుచులుతో వాతావరణం అంతా ఆహ్లాదభరితంగా మారిపోతుంది. ఎంతెంత దూరాన ఉన్న ఈ పండుగ వస్తే ఊళ్లకే వచ్చేస్తారు అందరూ. అలాంటి ప్రాముఖ్యత గల ఈ పండుగలో మొట్టమొదటి రోజు జరుపుకునే భోగి పండుగకు ఆ పేరు ఎలా వచ్చింది? ఆ రోజు చలిమంటలు ఎందుకు వేస్తారు?. తదితర విశేషాలపై ప్రజా జ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధిస్తాం

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నేరేడుచర్ల జనవరి 12( ప్రజా జ్యోతి): నేరేడుచర్ల మండల పరిధిలో పలు గ్రామాలలో మంజూరైన నిధులు 70 లక్షలతో నిర్మించే సి సి రోడ్డు పనులకు కల్లూరు గ్రామం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ సంక్రాంతి తరువాత వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12000 రైతు భరోసా ద్వారా అందజేస్తామని, స్వతంత్ర భారతదేశం లో ఎక్కడ లేని విధంగా రైతు కూలీలకి 12000 అందజేస్తామని,

మిగతా 2లో..





# ఓటమి విజయానికి నాంది కావాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### కెవిఆర్ కప్ సీజన్ 1 క్రికెట్ లో విజేత నిలిచిన ఎన్ కే ఎల్

### పలువురు ఎమ్మెల్యేలతో కలిసి విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: క్రీడలలో ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరుగుతున్న కెవిఆర్ కప్ సీజన్ 1 క్రికెట్ పోటీలలో ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా ముగింపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా

మిగతా 2లో..

# భోగ భాగ్యాల భోగి

## భోగి పండగకు ఆ పేరు ఎలా వచ్చింది?



- చలి మంటలు ఎందుకు వేస్తారు?
- సైన్స్ తో సాంప్రదాయం ముడిపడి ఉందా.!
- ప్రజల ఐక్యమత్యానికి బోగి శ్రీకారమేనా ?

ఎంతో మహిమాన్వితమైన మూడు రోజుల సంక్రాంతిపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడే వేరుగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఈ పండుగ లో హడవిడి మాములుగా ఉండదు. వీధులన్నీ రంగవల్లులతో కొత్త కోడళ్లు, అల్లుళ్లతో సందడిగా ఉంటుంది. ఓ పక్కన కోడి పందేల జోరు, మరోవైపు నోరూరించే రకరకాల పిండి వంటలు రుచులుతో వాతావరణం అంతా ఆహ్లాదభరితంగా మారిపోతుంది. ఎంతెంత దూరాన ఉన్న ఈ పండుగ వస్తే ఊళ్లకే వచ్చేస్తారు అందరూ. అలాంటి ప్రాముఖ్యత గల ఈ పండుగలో మొట్టమొదటి రోజు జరుపుకునే భోగి పండుగకు ఆ పేరు ఎలా వచ్చింది? ఆ రోజు చలిమంటలు ఎందుకు వేస్తారు?. తదితర విశేషాలపై ప్రజా జ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.**

### భోగి అనే పేరు ఎలా వచ్చిందంటే..

‘భగ’ అనే పదం నుంచి ‘భోగి’ అనే మాట వచ్చిందంటారు పెద్దలు. దక్షిణాయనానికి అఖరి రోజుగా భోగి పండుగను భావిస్తారు. ఎందుకంటే దక్షిణాయనంలో పడ్డ కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి.. రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలని ప్రజలు కోరుకుంటారు. పురాణల ప్రకారం చూస్తే.. పూర్వం ఈ దినమే శ్రీ రంగనధాస్వామి లో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని అందుకు సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాథ.!

### భోగిమంటలు ఎందుకంటే..

అందరూ అనుకుంటున్నట్లు చలికాలం కనుక వెచ్చదనం కోసం ఈ చలిమంటలు వేసుకోవడం లేదు. ఆరోగ్యం కోసం అనే చెప్పాలి. ఎందుకంటే..? ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశీ ఆవు పేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశిస్తాయి. ప్రాణవాయువు అధికంగా గాల్లో విడుదలవుతుంది. అది పీల్చడం ఆరోగ్యానికి మంచిది. అదీగాక ఈ చలికాలంలోనే ఆ వ్యాధులు ప్రబలంగా వస్తాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పీడిస్తాయి. వాటికి ఇది ఔషధంగా పనిచేస్తుంది.

అలాగే ఈ భోగిమంటలు పెద్దగా వచ్చేలా రావి, మామిడి, మేడి వంటి ఔషధ చెట్ల బెరడులను వేస్తారు. అవి బాగా కాలేలా ఆవు నెయ్యిని ఉపయోగిస్తారు. అలా అగ్నిహోత్రంలో వేసిన ప్రతి 10 గ్రాములు దేశీ ఆవునెయ్యి నుంచి ఒక టన్ను ప్రాణ వాయువు విడుదల అవుతుంది. ఈ ఔషధ మూలికలు, ఆవునెయ్యి, ఆవు పిడకలు కలిపి కాల్చడం వలన విడుదలయ్యే గాలికి అత్యంత శక్తి ఉంటుంది. ఈ గాలి మన శరీరంలో ఉన్న 72 వేల నాడుల్లోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఒకరికి రోగం వస్తే తగిన ఔషధం ఇవ్వోచ్చు. అదే అందరికీ ఇవ్వడం కాస్త కష్టం, పైగా అసాధ్యం కూడా. వైద్యం చేయించుకోలేని పేదవాళ్లు కూడా ఉండొచ్చు. ఇదంతా ఆలోచించే మన పెద్దలు అందరూ కలిసి భోగిమంటల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరూ పాల్గొనేలా సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుంచే వచ్చే గాలి అందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుంది. అదీగాక కులాలకు అతీతంగా ఈ పండుగ పేరుతో అందరూ ఒక చోట చేరడం ప్రజల మధ్య ఉన్న దూరాలను చెరిపేసి ఐక్యమత్యానికి శ్రీకారం చుడుతుంది. అంత మహిమాన్వితమైన ఈ భోగి పండుగ రోజును మీ లోగిళ్లో భోగిమంటలు వేసుకుని పెద్దచిన్న అంతా పాల్గొని ఆయురారోగ్యాల పొందడమే గాక భోగభాగ్యాలు కలిగేలా ఆనందంగా ఈ పండుగ జరుపుకోండి.

## ట్రాఫిక్ సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లు: ఐ జి సత్యనారాయణ

చిట్యాల జనవరి 12 ప్రజా జ్యోతి

తెలంగాణ -ఆంధ్ర సరిహద్దుల్లో ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఐజీ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం చిట్యాల పట్టణంలోఐజి వాహన రాకపోకలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజాల వాహనాల రద్దీ భారీగా పెరుగుతున్నందున రద్దిని నియంత్రించడానికి టోల్ ప్లాజా సిబ్బంది, పోలీసులు ట్రాఫిక్ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు 10 టోల్ బూతులను తెరిపించామని పేర్కొన్నారు.జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగానే ఇక్కడ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు.వాహనదారులు అతివేగంతో నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట ఎస్పీ శరత్ చంద్ర పవర్, డిఎస్పీ శివరాం రెడ్డి, నార్కట్ పెల్లి సిఐ కైగూరి నాగారాజు, చిట్యాల ఎస్సై ధర్మ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిట్టా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధనకై నడుం బిగించి ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని అన్నారు.అదే విధంగా ఫ్లోరైడ్ తో ప్రజలు విల విల లాడుతుంటే ఆనాడే 106 గ్రామాలలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసారని అలాగే భువనగిరి లో విద్యార్థుల కొరకు,కోటి 20లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం చేసారని గుర్తు చేసారు





## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధిస్తాం

మొదటిపేజీ తరువాయి..

అర్హులైన అందరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని, ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్నబియ్యం ఇస్తామన్నారు.బి సి ల కొరకు కుల గుణన, ఎస్ సి ల వర్గీకరణ, ఆర్ టి సి లో మహిళలకు ఉచితంగా ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ సేవలు చేపడుతు ఇలా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం నిజాయియితీగా, పారదర్శకంగా 24 గంటలు పనిచేస్తుందని ఇలా ఒక్క సంవత్సరం కాలంలో ఇంత అభివృద్ధి, సంక్షేమం చేపట్టడం నా 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చూడలేదని మంత్రి తెలిపారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాల ప్రజలు చూపెడుతున్న అభిమానాన్ని, ఆప్యాయతలను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం కోసం తీర్చుకుంటానన్ని మీకు ఏ సమస్య ఉన్న మీ ఉత్తమన్నకి చెప్పాలని తెలిపారు.తదుపరి కబడ్డీ పోటీలను ప్రారంభించి వీక్షించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ యువత చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఇంచార్జి ఆర్ డి ఓ సూర్యనారాయణ,మున్సిపల్ చైర్మన్ బచ్చలకూర ప్రకాష్ , ఆర్ %డ% బి ఈ ఈ సీతారామయ్య,మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ సైదులు, వ్యవసాయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఆర్ %డ% బి డి ఈ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి నాంది కావాలి

మొదటిపేజీ తరువాయి..

పాల్గొని ఎమ్మెల్యేలు నేనావత్ బాలు నాయక్, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ రెడ్డిలతో కలిసి క్రికెట్ విజేత జట్లకు షీల్డ్, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడాకారులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం దేశంలో ప్రతిష్టాత్మకంగా గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ కప్ సీజన్ 1 క్రికెట్ ఆర్గనైజర్స్ నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి టీంను మంత్రి అభినందించారు.

కెవిఆర్ కప్ సీజన్ 1 విజేతగా నిలిచిన ఎన్ కే ఎల్ జట్టుకు షీల్డ్, రూ. 1,00116 నగదు బహుమతి, ద్వితీయ శ్రేణిలో నిలిచిన స్టార్ 11 జట్టుకు షీల్డ్, రూ. 50,116, తృతీయ శ్రేణిలో నిలిచిన కేఎఆర్ యు జట్టుకు షీల్డ్, రూ. 30,000, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు షీల్డ్, రూ. 20,000 నగదును అందజేశారు. అదేవిధంగా విజేతగా నిలిచిన ప్రథమ,ద్వితీయ జట్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వ్యక్తిగతంగా కూడా నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, పానగల్ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, ఇంతియాజ్ హుస్సేన్, కెవిఆర్ కప్ సీజన్1 క్రికెట్ ఆర్గనైజర్స్ నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, పుట్టా రాకేష్, దొంగరి నరేందర్ యాదవ్,గుండగోని సాయి, ఉమర్ షరీఫ్, నల్లగొండ అశోక్, సుధాకర్ రావు, శివ, అజయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

సోమవారం, 13 జనవరి 2025

# రణరంగంగా మారిన భువనగిరి



## భువనగిరిని అష్టదిగ్బంధనం చేయించిన కాంగ్రెస్



### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అరెస్ట్

### ఎక్కడికక్కడ బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

### ఖండించిన మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,జగదీశ్ రెడ్డి

### దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు

### అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యేలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి పోలీసుల సమక్షంలో నే ఫర్నిచర్ ధ్వంసం చేయగా నిరసనగా,ఆదివారం భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో,పట్టణం లో ఆదివారం తన పార్టీ కి చెందిన నాయకులతో కార్యకర్తలతో కలిసి నిరసన తెలుపు తుండగా భారీ గా మొహరిం చిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే ను అతడి అనుచరులను,కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.**

భువనగిరి,జనవరి 12(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ,యువజన



కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి పోలీసుల సమక్షంలో నే ఫర్నిచర్ ధ్వంసం చేయగా నిరసనగా,ఆదివారం భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో,పట్టణం లో ఆదివారం తన పార్టీ కి చెందిన నాయకులతో కార్యకర్తలతో కలిసి నిరసన తెలుపు తుండగా భారీ గా మొహరిం చిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే ను అతడి అనుచరులను,కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి సంస్మరణ సభకు విగ్రహ ఆవిష్కరణ ను వెళ్తానన్న పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేసి ప్రభుత్వం జైల్లో పెట్టించడం సిగ్గు చేటైనా విషయమని అన్నారు.కాంగ్రెస్ ఆటలు ఇక సాగవని భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కల్లి బొల్లి మాటలు చెప్పి,గెలిచిన గెలిచిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేడు,బి ఆర్ ఎస్ పార్టీ తరఫున అభివృద్ధి పై ప్రశ్నించినందుకు దాడులు చేయిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నాడని తీవ్రంగా



విమర్శించారు. తెలంగాణ లో ఇది చీకటి రోజుగా మిగిలిపోతుందని భువనగిరి నియోజకవర్గం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ రెడ్డి ఇక కాస్కో అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరికి నిరసన తెలపడానికి హక్కు ఉందని అటువంటి హక్కును కాలరాసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.ఇకపై దాడులు చేస్తే ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు



కంచర్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 6గ్యారంటీ లపై ప్రశ్నించడానికి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించుకోగ అక్కడికి,యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులను కార్యకర్తలను పంపించి దాడులు చేయించడం ఎమ్మెల్యే అసమర్ధత కు నిదర్శనమని అన్నారు. ఇకపై దాడులు నీకు దమ్ము ఉంటే భువనగిరి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసి చూపట్టాలని డిమాండ్ చేసారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి మునుపెన్నడూ లేని విధంగా పోలీస్ పహారాన్ని పెట్టి భువనగిరి పట్టణ ప్రజలను భయభ్రాంతులకు

గురిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని.జరగరాని సంఘటన ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత కుంభం అనిల్ కుమార్ రెడ్డి వహించాలని అన్నారు. దాడులు చేయడం కరెక్ట్ కాదని చెప్పాల్సింది పోయి ఇంకా దాడులు చేయండి అని సమర్థించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.. ఇకనైనా దాడులు ఆపకపోతే ప్రతి దాడులకు దిగుతామని తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర నాయకులు చింతల

వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాలకుపాల్పడుతోందని భువనగిరి చరిత్రలోనే ఎన్నడు జరగని విధంగా ఎమర్జెన్సీని తలపించేలా గుర్రాలపై కవాతు నిర్వహించి భువనగిరి పట్టణ భయ భ్రాంతులకు గురి చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఖబర్దార్ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భువనగిరి పట్టణంలో పోలీసుల పహారా పెట్టించి పోలీసుల మధ్యలో తిరుగుతూ రాక్షసానందం పొందుతున్నాడని ఘాటుగా విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల,కార్యకర్తల జోలికి వస్తే నేటి నుండి దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు.

ప్రజాజ్యోతి



# మొరిగాడి యాదగిరి సేవలు మరువలేనివి

* మొరిగాడు యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కల్లూరి మల్లేశం



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** సిపిఎం సీనియర్ నాయకుడు మొరిగాడి యాదగిరి 25వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో సిపిఎం నాయకుడు మొరిగాడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఏ ఇక్బాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొరిగాడి యాదగిరి తన తుది శ్వాస వరకు ఎర్రజెండాలు మోస్తూ కార్మికులు, కర్షకులు, పేదల కోసం నిరంతరం పరితపించే వారని, ఆయన గతించి 25 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆయన జ్ఞాపకాలు ప్రజా ఉద్యమాలలో సజీవంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీకి మొరిగాడి యాదగిరి నాయకత్వం వహించి అనేక కూలీ పోరాటాలు, భూ పోరాటాలు, గీత కార్మికుల హక్కుల కోసం జరిగే అన్ని పోరాటాలలో భాగస్వామై ముందుండేవారని అన్నారు. అన్నగారిన వర్గాల పక్షాన బలమైన పోరాటాలు నిర్మించడమే మొరిగాడు యాదగిరి ki నిజమైన నివాళు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్, మొరిగాడి విజయ్, మొరిగాడి అజయ్, ఘనగాని మల్లేష్, మొరిగాడి మహేష్, చెన్న రాజేష్, మొరిగాడి లక్ష్మణ్, దూసరి బిక్షపతి, చెక్క పరుశరాములు, ఎండి మతిన్, ఎండి అఖిల్, కటకం సుదర్శన్, మొరిగాడి పృథ్వి, మొరిగాడి దాసు, మొగిలి పాక కృష్ణ తదితరులు ఉన్నారు.

## రేవంత్ రెడ్డిపై కంచర్ల రామకృష్ణ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన యూత్ కాంగ్రెస్

* విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఆలేరు జనవరి11(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇందిర కాంగ్రెస్ భవనంలో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భువనగిరి బిఆరెస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పదే పదే రండా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కండిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బిఆరెస్ నాయకులు ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేసే నాయకులతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, రెండు లక్షల వరకు ఋణమాపి చేసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. భువనగిరి లో రామకృష్ణ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన అక్కడి యూత్ కాంగ్రెస్ నాయకుల వలె రాష్ట్రంలో ఎక్కడ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరంగా అనుచిత వ్యాఖ్యలు చేసి ,ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తే యూత్ కాంగ్రెస్ నాయకులు ఊరుకునేది లేదని బిఆరెస్ నాయకులకు, కంచర్ల రామకృష్ణ రెడ్డి ని ఖబార్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి మహేష్, యాదగిరిగుట్ట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోటే అరవింద్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్రె రమేష్, కర్రె అజయ్, కోరుటూరి సతీష్, గండికోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు





**నల్గొండ, జనవరి 12 (ప్రజా జ్యోతి)** మహిళలు అన్ని రంగాలలో ముందుకొస్తున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. ఆదివారం పద్మా నగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకోవడం మినహా వారికోసం చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మహిళల హక్కులు హరిస్తున్నారని రోజురోజుకు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. పద్మానగర్ లో జీవనోపాధి కోసం వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, బహుమతి దాత పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఐక్యత భావంతో ముందుకు వెళ్లడం సంతోషకరమని అన్నారు. పద్మా నగర్ మహిళలు కోలాటాలు నేర్చుకున్నారని అదేవిధంగా బాలికలు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ముగ్గులు వేసిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా చీరలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేసారు. పద్మ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుట్ట బత్తుల అండాలు,.ఉదయ్ కిరణ్, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలి

ఫుట్ బాల్ క్రీడాకారులతో కల్లూరి మల్లేష్



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** నేటి యువత చదువుతోపాటు క్రీడలలో ముందుండాలని, గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియా రాజులు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, యువతలో దాగి ఉన్న సరోజనాత్మకను, నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ప్రతి సంవత్సరం క్రీడాచాలని నిర్వహించడం జరుగుతుందని, ఒలంపిక్ పరంగా చూస్తే మన దేశ ప్రాతినిధ్యం తక్కువగా ఉందని, జాతీయ స్థాయిలో జరిగే క్రీడలలో మన దేశం స్థాయి రోజురోజుకు దిగజారుతున్నదని, క్రీడాకారులను ప్రోత్సహించినప్పుడు విజయం సాధించి దేశానికి మంచి పేరు వచ్చే విధంగా వారిని ప్రోత్సహించాలని, ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించి యువతకు చదువుతోపాటు క్రీడారంగం కూడా ముఖ్యమేనని అప్పుడే వారు అన్ని రంగాలలో రాణించగలుగుతారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించి యువత ఎక్కువగా క్రీడలు ఆడే విధంగా వారికి మానసికంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈరోజు జరిగిన వాలీబాల్ క్రీడలలో పది టీములు పాల్గొనగా పోటీలకు ఎంపైర్ గా పూల కమలాకర్ వ్యవహరించారు. మొదటి స్థానంలో ఆలేరు పట్టణానికి చెందిన ద్వారక నగర్ టీం, రెండవ స్థానంలో సారాజిపేట టీం విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు ఎం ఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భువనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మాదాని నవీన్, వడ్డేమాన్ విప్లవ్, గాడి పల్లి ప్రశాంత్, మోరియాడి మౌర్య, మొరిగాడి పృద్వి, బేతి నాగరాజు, రాకేష్, ఎండి అఖిల్, యాసరపు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# దేశ ఖ్యాతిని పెంచిన వివేకానందుడు





వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12, (ప్రజాజ్యోతి) :** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత స్వామి వివేకానంద కి దక్కుతుందని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం వివేకానందుని 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతని మేల్కొల్పుతూ ఎన్నో ఉపన్యాసాలు సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు. అమెరికా పార్లమెంటులో వివేకానందుడు మాట్లాడి భారత దేశ సాంస్కృతి సాంప్రదాయాలను చరిత్రను ప్రపంచానికి వివరించాడన్నారు. దేశ వివేకానందుడు యువతను మేల్కొలిపాడు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి, మాజీ సర్పంచులు బచ్చనగోని దేవేందర్ యాదవ్, భాస్కర్ నరసింహ గౌడ్, కొండ్రెడ్డి నరసింహ, వివిధ పార్టీల నాయకులు మందుగుల బాలకృష్ణ, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి, సుర్వి రా జు, సురపల్లి శివాజీ, తెలంగాణ బిక్షం, జక్కిడి చంద్రారెడ్డి, సురేపల్లి వెంకటేశం, రసాల యాదయ్య, వంగరి రఘు, బాకారం నాగరాజు, సురేపల్లి జవహర్, పుష్కావుల గిరి, చిలువేరు వెంకటేశం, బద్దం యాదయ్య, జక్కర్తి బిక్షపతి, కట్కూరి వెంకటేష్, పాశం కృష్ణ, సోమన బోయిన కృష్ణ కుమార్, గూడూరు మంజునాథరెడ్డి, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

* వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తుంగ కుమార్



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** స్వామి వివేకానంద 162 జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి బలహీన వర్గాల నాయకుడు తుంగ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని దేశం, సమాజం ఉన్నత నిర్మాణ కోసం పాటుపడాలని స్వామి వివేకానంద ఇచ్చిన పిలుపుకు ప్రతి ఒక్కరు స్పందించాలని అన్నారు. ఆ మహనీయుని జయంతి, వర్ధలే కాకుండా వారి ఆశయాలను నిరంతరం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన వర్గాల నాయకులు కుతావత్ కమలాకర్, మద్దెల తిరుపతి, గడ్డం నాగరాజు, గుడుకుంట్ల యాకు, గజం అంజయ్య, శ్రీరాముల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.


## ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**యాదాద్రి(వలిగొండ)జనవరి 12(ప్రజాజ్యోతి న్యూస్):** మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో సంక్రాంతి పండుగ సదర్భంగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లలిత గార్ల కుమారులు మనోజ్ రెడ్డి, మనిత్ రెడ్డిల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో సుమారు 60 మంది మహిళలు,యువత పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయుల నిర్ణహించి, ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి శ్రావణి కి 2016 రూపాయలు ద్వితీయ బహుమతి మనీషాకి 1016 రూపాయలు అందించగా 3వ బహుమతి నుండి 6వ బహుమతి వరకు విజేతకు చీరలను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ పౌండేషన్ సభ్యులు మరియు గ్రామస్తులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి





- దేవలమ్మ నాగారంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి
- పండ్లు, దుప్పట్లు పంపిణీ
- బూడిద దేవేందర్ రెడ్డి

**చౌటుప్పల్ జనవరి 12 ( ప్రజా జ్యోతి )** స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు బూడిద దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూడిద దేవేందర్ రెడ్డి హాజరైనారు. దేవలమ్మ నాగారం గ్రామపంచాయతీ ఆవరణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి, వివేకానంద యూత్ సభ్యుల తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని ఒంటరి మహిళ కంసాలి సూరమ్మకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం యువతకుజాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూడిద దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు.దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద జగన్మోహన్ రెడ్డి,పులిగిల్లి శ్రీనివాస్ ,పందుల వెంకటేశం, సిలువేరు రమేష్,కొండ గణేష్, దాచేపల్లి మనోహర్ గుప్తా, పులిగిల్ల లక్ష్మీనాచారి,వినుకొండ ఉపేందర్ చారి, రెవెల్లి సత్యనారాయణ, జూపల్లి మల్లేష్, బొడ్డుపేల్లి మల్లేష్, అత్తపురం రాజు, సుంకోజు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అవధులు లేని సేవ కు... నిలువెత్తు తులాభారం



**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ నియోజకవర్గంలో సామాజిక సేవ కార్యక్రమాలకు కేరాఫ్ గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మిరెడ్డి (బిఎల్ఆర్) కు ఆదివారం పట్టణంలోని పులిమేడు ఆశ్రమంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో పరీక్షా ప్యాడ్లతో వినూత్నంగా తులాభారం నిర్వహించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు అయ్యప్ప స్వామి మాల ధారణ చేసి జ్యోతి దర్శనానికి బయలుదేరేందుకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరయ్యారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా అయ్యప్ప దర్శనానికి వెళ్లే పులిమేడు ఆశ్రమ స్వాములు దైవ దర్శనం తో పాటు , సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుండటం జరుగుతుంది. దానిలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన ఎగ్జామ్ ప్యాడ్ల తో ఎమ్మెల్యేకు తులాభారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి , గుడిపాటి నవీన్,పాదూరి శరత్ ,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానందరికి ఘనంగా నివాళులు



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆలేరు శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్క రించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఆలేరు నగర కార్యదర్శి కటక మోజు దీపక్ చారి మాట్లాడుతూ దేశ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై, ముఖ్యంగా యువతపై ఎంతగానో ఉందని అన్నారు. యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా విజన్ జిల్లా కన్వీనర్ బల్ల హరీష్, గొల్లపల్లి సన్నీ, కటకం సంజయ్, భరత్, సంగీత్, వరుణ్, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునగాల జనవరి 12 (ప్రజా జ్యోతి):** మునగాల మండల కేంద్రంలో స్థానిక పబ్లిక్ స్కూల్లో 2003- 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత వేదికగా కలుసుకోవడం అనందదాయకంగా ఉందన్నారు. చిన్ననాటి విద్యాభ్యాస తీపి గుర్తులు నెమరు వేసుకోవడం ఒకరి ఒకరి యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులను గౌరవంగా సన్మానించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం జీవితంలో మర్చిపోని విధంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జీవిత గమనంలో జరుగుతున్న సంఘటనలు వారి జీవనశైలి పై వేదికలో కలిసిపంచుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు తీపి గుర్తులుగా 2003 -2004 జ్ఞాపికలు పంచుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,సుభాష్ చంద్రబోస్, గోపాలరావు, సత్యనారాయణ, సంజీవరెడ్డి, విద్యార్థులు బసవయ్య ,పుల్లయ్య ,రఘు కుమార్, రాకేష్, సుమన్, సుధీర్, ఉపేంద్ర, చారి ,రఫీ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడలు సిగ్గుచేటు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ గుండాలు దాడి చేయడం పట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ తీవ్రంగా ఖండించారు. ఆదివారం సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ నరసింహ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయాల పై దాడులకు తెగబడడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు పెట్టడం , దాడులు చేయడం అంటే ఇంకా పాలన కిందకు వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇలాగే చేస్తే టిఆర్ఎస్ పార్టీ ప్రతిదాడులు చేయడానికి వెనకాడ భూమిని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులకు కేసులు, అరెస్టులు, ఉద్యమాలు కొత్త కాదన్నారు. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, పానుగోత పాండురంగ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం, తెలంగాణ బిక్షం, నాయకులు బోడ రాజు, రాచకొండ గిరి, సోమనబోయిన చందు, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక లో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎస్సై జగన్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12, (ప్రజాజ్యోతి):** సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఆదివారం నాడు గ్రామస్థాయి వాలీబాల్ పోటీలను ఎస్సై జగన్ ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ పాటల పోటీలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం బాగుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆటల పోటీలకు సమయం కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు దొంతగోని పెద్దలు, మాజీ ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు, నాయకులు శివశక్తి లాలయ్య, రావిరాల మల్లేష్, పరకాల చంద్రశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు దొంతగోని అమరేందర్, మండల కార్యదర్శి గాజుల మహేష్, నాయకులు కొత్త శ్రీకాంత్, పిట్ట రామచంద్రం, మర్రి జంగారెడ్డి, గాజుల అంజయ్య, జోక్ మహేష్, అయిత రాజు లింగస్వామి, కర్నాటి నరేష్, వంగూరి సాయి కిరణ్, సింగపంగ సుధాకర్, శ్రవణ్, ఈదుల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ జనవరి 12(ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని మొగిలిపాకకు చెందిన గీతా కార్మికుడు గుండాల రమేష్ ఇటీవల తాడి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని ఆదివారం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి బాధితున్ని పరామర్శించి వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, భిక్షపతి,విష్ణు చారి, సురేందర్, సత్యరాములు,శేఖర్ రెడ్డి,మచ్చేందర్ , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోలనుపాక కు విచ్చేసిన చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి

**చండియాగంలో పాల్గొన్న సిఎస్ శాంతి కుమారి**

**ఆలేరు, జనవరి12(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీమాత పిత్రు గోక్షేత్రంలో జనవరి8వ తేదీ నుండి జరుగుతున్న చతురాయతన సహితశత చండియాగంలో ఆదివారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డి, ఏసీపీ రమేష్, ఎస్సై రజనీకర్ లు శాంతి కుమారికి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ చండియాగంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రంగవల్లులు సాంప్రదాయానికి ప్రతీక



- అందమైన రంగ వల్లికులతో ఆకట్టుకున్న మహిళలు
- ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరూ విజేతలే
- సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్తా

**చౌటుప్పల్ జనవరి 12 ( ప్రజా జ్యోతి )** రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీకని సీతారాంంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్తా అన్నారు.ఆదివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, బాలికలు ఎంతో ఉత్సాహంతో ముగ్గుల పోటీల్లో పాల్గొని అందమైన రంగవల్లిలను తీర్చిదిద్దారు. వరకాంతం సురేందర్ రెడ్డి- అమృతమ్మ దంపతుల సహకారంతో పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బూడిద దేవేందర్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి లతో కలిసి దాచేపల్లి మనోహర్ గుప్తా అందజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా వరకాంతం అమృతమ్మ వ్యవహరించారు.ఈ సందర్భంగా దాచేపల్లి మనోహర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరూ విజేతలే నని అన్నారు. రామాలయ పునర్నిర్మాణం, సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలకు సహాయ సహకార అందిస్తున్న వరకాంతం సురేందర్ రెడ్డి- అమృత దంపతులకు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ఉపాధ్యక్షుడు బొమ్మ రాములు, ప్రధాన కార్యదర్శి డబ్బికర్ జ్ఞానేశ్వర్, కోశాధికారి దోనూరు వెంకట్ రామ్ రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి బొమ్మ తిరుమలేష్, నాయకులు సురుగు శ్రీనివాస్, అత్త పురం వెంకట్ రెడ్డి గౌడ్,పన్నాల రాజు రెడ్డి, బొమ్మ మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం

* వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దూడల వెంకటేష్
* విగ్రహం ఎదుట ఎన్సిసి క్యాడర్స్



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఎన్సిసి విభాగం క్యాడేట్స్ వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, ఒక మోడల్ అని, అందరి యువకులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశాన్ని ప్రేమించి తన దేశ ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యుడు స్వామి వివేకానందాన్ని, అతని వాగ్దాటికి ముక్తులైన అమెరికా ప్రధానికం వివేకానందకు బ్రహ్మరథం పట్టారని, ఎంతోమంది అతనికి శిష్యులయ్యారని అన్నారు. ఈ జయంతి సందర్భంగా కాబోయే యువతరమైన విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలని, ఆ సంకల్పం ఒక గొప్ప లక్షణంగా ఉండాలని లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదని అన్నారు. అపజయాలు ఎదురైనా విజయం సాధించే వరకు విశ్రమించకూడదని వివేకానంద జాతికి ఇచ్చిన సందేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య, బొమ్మ కంటి బాలరాజు, ఎన్సిసి క్యాడేట్లు మయూరి, అంకిత, నికిత, వైష్ణవి, రచన, శ్రీరామ్, వినయ్, భరత్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## బిజెపి అధ్యక్షుడికి సన్మానం



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పూజారి కుమార స్వామికి మండల, పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కుమారస్వామి గౌడ్ కు పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం యాదగిరి, గాజుల సారయ్య, శేషత్వం అమరేందర్, గంధం కృష్ణమూర్తి, చిలుకు అంజయ్య, కంతి రవి, మండల బీజేవైఎం నాయకులు బైరి మహేందర్ గౌడ్, గిరిబోయిన ప్రశాంత్ గౌడ్, వాసు, కొత్తపల్లి శివకుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

* ఏ ఆర్ ఎస్సై ఉపేందర్

**మునగాల జనవరి 12 ప్రజా జ్యోతి):** నరసింహ గూడెం గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద యూత్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ అవునత్యాన్ని,మరియు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామానికి చెందిన ఏఆర్ ఎస్సై ఉయ్యాల ఉపేందర్ మాట్లాడుతూ..ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు.చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు మాజీ యూత్ అధ్యక్షులు తొండల.శ్రీకాంత్, గ్రామ యువనాయకులు మెంటెబోయిన.కృష్ణ ,మాజీ అధ్యక్షులు,ముసుకు రాజేష్ అధ్యక్షులు మజీద్, ఉపాధ్యక్షులు ముసుకు.ఫణిందర్, మూసుకు అనిల్,ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దోర్ల మహేష్, వినయ్ ,పెద్ది.సంపత్, పెద్ది. భీముడు, పెద్ది .సురేష్, చింతలపాటి అనిల్, కొప్పెర క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్

**మఠంపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామ పరిధిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భూక్యా రవీందర్ నాయక్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుర్గయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్,ఎన్ఎస్యుఐ నాయకులు ఈశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగు నాయక్,రాగ్యా నాయక్, సతీష్ నాయక్,శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి





* వాహన రాకపోకలను పరిశీలించిన మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ
* వాహనదారులు పోలీసులకు సహకరించాలి

**కోదాడ టౌన్ ,జనవరి12 ( ప్రజా జ్యోతి):** హైదరాబాదు నుండి ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వాహనదారులు పోలీసులకు సహకరించాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ సూచించారు. జాతీయ రహదారిపై సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సొంత గ్రామానికి వెళుతున్న వాహనాలతో రద్దీగా మారింది. హైదరాబాద్ నుండి విజయ వాడ వరకు పోలీసులు పూర్తిస్థాయిలో ప్రొటెక్షన్ ఇస్తూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ లో క్లియర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం కోదాడ పట్టణంలోని కొమరబండ జంక్షన్, రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద ఐజి వాహన రాకపోకలలో తనిఖీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజాల వాహనాల రద్దీ భారీగా కొనసాగుతున్నది. వాహనాల రద్దీని నియంత్రించడానికి టోల్ ప్లాజా సిబ్బంది, పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా నియంత్రణ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపారు. పంతంగి టోల్ ప్లాజా లో వాహనాల రద్దీ దృశ్య 10 టోల్ బూతులను విజయవాడ వైపు తెరిచినట్లుగా ఆయన పేర్కొన్నారు. మామూలు రోజులలో 35,000 నుండి 45000 వాహనాలు వెళ్తాయని సంక్రాంతి పండుగ సందర్భంగా మాత్రం నిన్న ఒక్కరోజే యాభై ఐదు వేల వాహనాలు వెళ్లినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగానే ఇక్కడ వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నరన్నారు. నాలుగు సెకండ్లలో ఒక వాహనం చొప్పున టోల్ ప్లాజా నుండి వెళ్తుంది, నిమిషానికి 330 వాహనాలు విజయవాడ వైపు వెళ్తున్నాయని, వాహనదారులు అతివేగంతో నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, చింతపాలెం ఎస్సై అంతిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్



**తిరుమలగిరి (సాగర్), జనవరి 12, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి సాగర్ మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో ఆదివారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. క్రీడాపోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శౌరి నాయక్, లాలు నాయక్, పాండు నాయక్, మునినాయక్, బుజ్జి నాయక్, బిచ్యాలు నాయక్, సీతారాం నాయక్, బాలకృష్ణ, తులసీరాం, అర్జున్, నాగ, వస్సి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీలోని ముక్తపుర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 వాలంటీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరం ఆదివారం మూడవ రోజున విద్యా ప్రాముఖ్యత మరియు మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సామి వివేకానంద చిత్రపటానికి పువ్వుల మల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచందర్ గౌడ్ సోషల్, ఆర్గనైజర్ కొండమడుగు రాజు గోలనుకొండ ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వాలంటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):** మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం స్వామి వివేకానంద స్వామి 162 వ జయంతిని ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేస్తూ ఆయన యువతకు చూపించిన మార్గంలో నేటి యువత వెళ్లాలని కోరారు. ప్రశ్నించే తత్వం యువతకు రావాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సేవ తత్వంతో మంచి మార్గంలో యువత ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువకులు గుండు వంశీ, పోలంపల్లి వేణు, దాసరి నాగేంద్ర బాబు,బొల్లెపల్లి కిరణ్, ముత్తినేని వినోద్, నాగేంద్ర చారి నర్సింగ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

* గృహనిర్బంధంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్
* పోలీస్ స్టేషన్ కు తరలించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** భువనగిరి lo బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ ఆదివారం ఆ పార్టీ నాయకులు నిరసనకు పిలుపునివ్వగా ఆలేరు రజనీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బి.ఆర్.ఎస్ నాయకులను ముందస్తు చర్యలో భాగంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పుట్ట మల్లేష్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అని చెప్పుతూ నిరంకుశ పాలన చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నించిన తమను పోలీసులు అరెస్టు చేయడం అక్రమం అని అన్నారు. భువనగిరి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యం పై నిరసన చేపడితే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలకు నిరసన తెలిపే హక్కును కూడా అరిస్తున్నారని, ప్రజావ్యతిరేక పాలన నశించే రోజు త్వరలోనే ఉందని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, కందుల శంకర్, మహేందర్ రెడ్డి, జంపాల దశరథ, పత్తి వెంకటేష్, బేటి రాములు, కుతాటి అంజన్ కుమార్, మాణిక్యాల ఈశ్వర్, కటకం బాలరాజు, ఎండి గోరమియా, ఆలేటి అజయ్, బాసాని ప్రశాంత్, జల్లీ నరసింహులు తదితరులున్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన :మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి....



**మోతె జనవరి 12 ( ప్రజాజ్యోతి ):** మండల ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలని మోతె మండల ఎస్సై యాద వేందర్‌రెడ్డి అన్నారు.సంక్రాతి పండగ సంప్రదాయల ఏర్పాట్లలో యువత ఆదర్శం గా ఉండాలి అని అన్నారు.సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్ర మత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహి ళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాం తాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. ప్రజలందరికీ ఈ సంక్రాంతి అన్ని విధాలుగా ఆశీర్వాదం కలగజేయాలని తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ ఆరోగ్య సమయంలో నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి పేర్కొన్నారు.ఆది వారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన కోళ్ళ రామ లక్ష్మమ్మ 52000 రూ, బొంత భిక్మారెడ్డి 30000 రూ, ఆవిరబోయిన సైదులు 52000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్,మాజీ సర్పంచ్ విజయ సీతారాంరెడ్డి, సీనియర్ నాయకులు సైదిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొల్లగాని సైదులు,మన్మథరెడ్డి, అమరవరపు నవీన్, నాగేష్, వార్డ్ నెంబర్లు అమరవరపు ప్రేమ్ కుమార్,నట్టే నర్సింహారావు, రవీందర్ రెడ్డి, జాన్,వెంకన్న,వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి మాజీ ఎంపిటిసి లక్ష్మి భరత్



**మఠంపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో సం క్రాంతి పండుగను సందర్భంగా ఆదివారం కబడ్డీ పోటీలు నిర్వహించిన సందర్భంగా విశిష్ట అతిథిగా అల్లిపురం మాజీ ఎంపిటిసి లక్ష్మీభరత్ నాయక్ పాల్గొని క్రీడాకారు లను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో క్రీడలు చాలా ప్రాముఖ్యతమని మనకు ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని క్రీడాకారులతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా క్రీడాకారులకు గ్రామ ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో నిర్వాహకులు క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50కిలోల బియ్యం సాయం



**రాజపేట, జనవరి 12 (ప్రజాజ్యోతి)** రాజపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మామిడి సత్తయ్య కుటుంబానికి ఆదివారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు మామిడి రాజు, మామిడి మల్లేష్, బుర్ర స్వామి, గౌటే రాజు, మామిడి వెంకటేష్, మామిడి చంద్రమౌళి, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కోయ అమరేందర్, గౌటే కృష్ణ, చెరుకు కరుణాకర్, ఎనబోయిన వెంకటేష్, దోమల ఆంజనేయులు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి)** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఆపదలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీలోని ముక్తపుర్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కుక్కలి బాలయ్య 60,000 పోతగల్ల బుచ్చమ్మ 14,000 తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నకేషవ దేవస్థాన కమిటీ చైర్మన్ సన్న నరసింహ  డైరెక్టర్ ఊడుగు శ్రీకాంత్ గుండ్ల రాజు కొండమడుగు రాజు అరుణోదయ సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీను మునుకుంట్ల పోచయ్య రుద్ర వెంకటేష్ మూనుకుంట్ల బాలరత్నం మునుకుంట్ల రఘు కొండమడుగు రామేశ్వర్ కొండమడుగు రోషన్ కారింగ్ శ్రీను మోడెపు అశోక్ గౌడ్ గోళనుకొండ నాగేష్ మునుకుంట్ల బాలకృష్ణ పొత్తగల్ల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడలు ప్రారంభం

**చిట్యాల జనవరి 12ప్రజాజ్యోతి** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ప్రజలకు క్రీడాకారులకు క్రీడాభిమానులకు మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో నిర్ణయించిన వాలీబాల్ కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ , సిపిఎం పార్టీ నాయకులు దేశబోయిన నరసింహ నాతి కిరణ్  నాతి శ్రీనివాస్ మరియు ఆర్గనైజేషన్స్ సభ్యులు దేశ బోయిన లింగస్వామి రూపాని అజిత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు







**క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి**
**వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం**
**క్రీడల అభివృద్ధికి ఖ్యాతి చేస్తున్న కృషి అభినందనీయం**
**కోదాడ పట్టణ సీఐ రజిత రెడ్డి**

**కోదాడ టౌన్, జనవరి 12 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటుచేసి క్రీడల అభివృద్ధికి పాలడుగు ఖ్యాతి చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. పట్టణంలోని తేజా టాలెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. యువతకు విద్య తోపాటు క్రీడల్లో ప్రావీణ్యం ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రెండు రోజులపాటు కోదాడలో పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు. రెండవ రోజు 12 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొనగా టాప్ చాంపియన్ షిప్ యూత్ జూనియర్,సీనియర్ విభాగం మెన్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారు విజేతలుగా నిలిచారు. ఉమెన్ విభాగంలో సూర్యాపేట జిల్లా విజేతలుగా నిలిచారు. వీరితోపాటు ఉత్తమ వెయిట్ లిఫ్టర్ యూత్ ఉమెన్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఏ తోని శ్రీ జూనియర్ సీనియర్ విభాగంలో సిహెచ్ అనూష మేడ్చల్ మల్కాజ్ గిరి, మెన్ బెస్ట్ వెయిట్ లిఫ్టర్ యూత్ లో ఖమ్మం కు చెందిన కే అభిరామ్ జూనియర్ సీనియర్ లో కే మోహన్ లు బెస్ట్ వెయిట్ లిఫ్టర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలను కోదాడ ప్రాంతానికి పరిచయం చేసిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతిని పలువురు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావు, ఎస్ ఆర్ కె మూర్తి, దేవ బత్తిని నాగార్జున, కోటిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు,ఆకుల శ్రీనివాస్,సూర్యపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకిరామయ్య, హనుమంత రాజు, శివ,కృష్ణమూర్తి, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్‌కి పరామర్శ



**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):** కొన్ని రోజులు క్రితం బైక్ ప్రమాదంలో గాయపడిన మన తెలంగాణ పత్రిక పాత్రికేయుడు ఒగ్గు విశాఖని, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఆదివారం అతని స్వగ్రామం సర్వారంలో పరామర్శించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రమాద ఘటనను అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, కమిటీ సభ్యులు మహేష్, రాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 50 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత




**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణ శివారులోని ఈదులగూడ చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు వన్ టౌన్ ఇంచార్జ్ సి ఐ పి.నాగార్జున తెలిపారు. వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తన సిబ్బందితో తెల్లవారుజామున చౌరస్తా వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో సుమారు 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా అనుమానంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ రవి ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి పోతుగంటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామం నుండి ఆంధ్ర కు  బియ్యం తరలిస్తున్నట్లుగా చెప్పినట్లు తెలిపారు. దీంతో ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.నాగార్జున తెలిపారు.

## భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

- లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.
- సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్

**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):** భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేల వెంటనే విడుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం,సుభాష్ నగర్ లక్ష్మీపురం గ్రామాలలో వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన ఏడాదికి 12,000 హార్దిక సహాయం వెంటనే ఇవ్వాలని,లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని,వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం  నిర్వహించి విధివిధానాలను రూపొందించాలన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర ఎకరాలు భూమి ఇస్తానని చెప్పి సమగ్ర సర్వే లో 26 లక్షల ప్రభుత్వ భూమి ఉన్నట్లు తేల్చి అమలు చేయలేకపోయిందని, భూమిలేని పేద ప్రజలు 10 లక్షల మంది ఉన్నారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూముల లెక్కలు తేల్చి పేదలకు పంపిణీ చేయాలన్నారు.నిరుద్యోగ భృతి,నూతన పింఛన్లు మందులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోలి నాగమణి, లచ్చిమల పెంటమ్మ,పాపమ్మ, ఆదెమ్మ,గోడ కుమారి,నిమ్మల శీను, బండ్ల సైదులు,కొదమగుండ్ల సునీత, గోవాడ స్వాతి,చిలుక బంగారమ్మ, గుణగంటి సైదమ్మ,జటావత్ కుమారి లచ్చిమల్ల ప్రియాంక,సోమ,అమీనా పాల్గొన్నారు.





## గౌడ విద్యార్థులకు చేయుత

**చిట్యాల జనవరి 11 ప్రజా జ్యోతి** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన 13 మంది గౌడ విద్యార్థులు గుంటూరు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతనాలను ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ ప్రశంసా పత్రం, నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపకార వేతనం అందుకున్న విద్యార్థులు మారగోని ఉమామహేశ్వరి, బొడిగె స్ఫూర్తి, గోపగోని రమ్య, బత్తుల శ్రీచరణ్య తేజ, బొమ్మగాని కావ్య, గడ్డం సౌమ్య, గడ్డం లాస్య, కావలి పూజ, మారగోని అభినయ్, నమ్ముల సంతోష్, గోపగోని యశ్వంత్, బత్తుల శివశంకర్, అంతటి రవితేజ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్, సభ్యులు బత్తుల నర్సింహా గౌడ్, మారగోని అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని బస్సులపై జరిమానా



**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):** నిబంధనలు పాటించని బస్సులపై పోలీసులు కొరడా జులిపించారు. జాతీ య రోడ్డు భద్రత మాత్సవాల సందర్భంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం అంతర్రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్పోస్ట్ వద్ద ప్రైవేటు బస్సులను తనిఖీలు చేసి నిబంధనలను పాటించని బస్సులపై పన్నులు మరియు కాంపౌండింగ్ ఫీజు లు కలిపి రూ. 184130 ల జరిమానాలను విధించారు. అదేవిధంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబం ధనలపై వాహన యజమానులకు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వాహనం వెంట సరైన ధ్రువపత్రాలను ఉంచు కోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన క్రమం లో జరిమానాలతో పాటు బస్సులను సీజ్ చేస్తామని హె చ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం బి ఐ శ్రీనివాస్, ఏ ఎం వి ఐ లు సాయి ప్రసాద్, కానిస్టేబుల్స్ చిన్ని బాబు, అశోక్, దేవేందర్ ,చెక్ పోస్ట్ సిబ్బంది నాగరాజు, రాజకుమార్, సైబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అధ్యక్షునిగా చంద్రయ్య ఎన్నిక

**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం కీత వారిగూడెం గ్రామంలోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ 16వ అధ్యక్షులుగా జుట్టుకొండ చంద్రయ్యను ఆదివారం ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా తోడుపునూరి కృష్ణమూర్తి,గౌరవ అధ్యక్షుడు పాలెల్లి సూరయ్య,కార్యదర్శి కీత శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రామమూర్తి,ముఖ్య సలహాదారులుగా రాయప్రోలు శ్రీరామయ్య శర్మ,కార్యనిర్వాహ సభ్యులుగా స్థల దాత కీతకోటయ్య, ఓరుగంటి వెంకటరమణ,రావుల రామయ్య,తుమ్మల వెంకటేశ్వర్లు, మైలారిశెట్టి భద్రయ్య,గుండు సైదయ్య,రేఖ సోమయ్య,రుద్ర వెంకటేశ్వర్లు,కొంగరి శ్రీనివాస్, బాల్దూరి అంజయ్య,చింతకాయల శ్రీనివాస్,ఉద్దేజు మణిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ శ్రీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దేవాలయంలో మరియు వైదిక కార్యక్రమాలకు తన వంతుగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తానని భక్తులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఇటీవల మృతి చెందిన దేవాలయ సభ్యులు చింతకాయల రామచంద్రయ్య, ఉద్దోజ రమేష్ కి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీలను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్



**మఠంపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వల్లపుదాసు దుర్గయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మలోతు ప్రేమ్ కుమార్ నాయక్,మాజీ సర్పంచ్లు భూక్యా నాగు నాయక్,బానోతు నాగు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు మాలోతు పున్న నాయక్,మాజీ ఉపసర్పంచ్ మలోతూ సత్యవతి బాలకృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు జ్యోతి శ్రీను నాయక్,భూక్య రవీందర్ నాయక్,భూక్యా రవి నాయక్, సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ బానోతు నాగు నాయక్,బానోతు రాగ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్,స్వామి నాయక్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోతు సతీష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాలోతు రామచంద్రనాయక్,హర్ష నాయక్,సంతోష్ నాయక్,బానోతు శివ కృష్ణ,బానోతు చందు,అఖిల్ నాయక్,అంజి నాయక్,హనుమంతు నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**మఠంపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం వర్ధాపురం గ్రామంలో చీపిరి లింగస్వామి తండ్రి మల్లయ్య ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైనది.కరెంట్ షాక్ తో మంటలు రావడంతో గదిలో ఉన్న సుమారు ఐదు బస్తాల ధాన్యం,రెండు క్వింటాలు బియ్యం, నూనె డబ్బాలు రెండు,యూరియా రెండు,అడుగు మందు కట్టలు రెండు, కూలర్,మంచాలు రెండు,నిత్యవసర సరుకులు మరియు కుర్చీలు,వంట సామాను,మరియు బట్టలతో సహా మంటల్లో కాలిపోయినవి,సుమారుగా లక్ష రూపాయలు విలువ చేసే వస్తువులు కాలిపోయినాయని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని బాధితులు కోరారు.

## రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు

**కోదాడ టౌన్ ,జనవరి 12 (ప్రజా జ్యోతి):** పట్టణం నడిబొడ్డున ఉదయం సమయంలో ఓ మహిళ మెడలో గొలుసు చోరీ అయిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని నయనగర్ లో నల్లమోతు రామా భర్త దుర్గారావు ఆరుబయట గోరింటాకు కొస్తుంది. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. ఒక వ్యక్తి దిగి చుట్టుపక్కల గమనించి రామా మెడలో ఆరు తులాల బంగారపు చైన్ లాక్కొని పరారయ్యారు. పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన దొరకలేదని బాధితురాలు పేర్కొన్నారు. చైన్స్ స్నాచింగ్ వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇల్లు విడిచి బంధువుల ఇంటికి కానీ శుభకార్యాలకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, ఇప్పుడు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం అనే తేడా లేకుండా ఏ సమయంలో పడితే ఆ సమయంలో చైన్ స్నాచింగ్ దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

## రిక్కల వాసుదేవ రెడ్డి దశ దినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ....



**హాలియా,జనవరి12(ప్రజా జ్యోతి) :** హాలియా పట్టణం అనన్య వెంచర్ లో మధారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దశ దిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అల్లి పెద్దిరాజు యాదవ్, పేరూరు దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,బెడుదూరు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల సైదులు యాదవ్,షేక్ షరీఫ్, దుండిగల శ్రీను,రిక్కల పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ చాటిన దాసరి జయశీల్ కుమార్



**నల్గొండ, జనవరి 12 (ప్రజాజ్యోతి)** నల్గొండ జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్-2025 పోటీలలో 96 కేజీల విభాగంలో వరుసగా రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జయశీల్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీల్లో 96 కేజీల విభాగంలో రెండు, మూడో స్థానంలో నిలవడం పట్ల జిల్లాలోని పలువురు అభినందించారు.

# పేద విద్యార్థులకు సైనిక్ గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాలు పంపిణీ



**ఉచిత పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి):** దేశ సేవలో చేరాలనుకునే పేద విద్యార్థుల కోసం సైనిక్ గ్రూప్ అందించిన ఉచిత పుస్తకాలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సైన్యంలో చేరాలనుకునే పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేయడం ఆనందంగా ఉందని, ఇప్పటివరకు ఈ సైనిక్ గ్రూప్ ద్వారా వంద మందికి పైగా భారత సైన్యంలో చేరడం సంతోషకరమైన విషయమని, రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరైతే భారత సైన్యంలో చేరాలనుకునే పేద విద్యార్థులకు అండగా ఉండటం, వారికి కావలసిన స్టడీ మెటీరియల్ జిల్లాల వారీగా అందిస్తున్న సైనిక గ్రూప్ నిర్వాహకులు చౌహాన్ కృష్ణ, భువనగిరి జిల్లా ఇన్చార్జి బండారి ప్రసాద్ ముదిరాజ్, లోకేష్ గార్లను అభినందించారు.